క్లుప్తంగా

జాబ్ కార్డు ఉన్న వారందరికీ పని



వేతనదారుల మస్టర్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి, 100 రోజులు పని దినాలు పూర్తి కాని వారందరికీ తప్పనిసరిగా పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సూచించారు. మండలంలోని దేవుపల్లి గ్రామంలో ఎం.ఎస్ ఛానల్‌తోపాటు చెరువులో చేపడుతున్న ఉపాధి పనులను బుధవారం ఆయన పరి శీలించారు. వేతనదారుల మస్టర్ల సీట్లను తనిఖీ చేశారు. జాబ్ కార్డు ఉన్న వారే పనులకు హాజరు కావాలని, ఒకరికి బదులుగా వేరొకరు పనులకు రాకుండా పర్యవేక్షించాలని మేట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు.

శింగరాయిలో 'ఫ్యామిలీ డాక్టర్'



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ వెంకటరావు

వేపాడ: మండలంలోని శింగరాయి గ్రామంలో వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ధరణి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబి రంలో డాక్టర్ ధరణి, 104 వాహన వైద్యసిబ్బంది ప్రజలకు వైద్యసేవలందించారు. బీపీ, సుగర్, రక్తపరీక్షలతో పాటు ఈసీజీ టెస్టులు చేశారు. గర్భిణులకు, దీర్ఘకాలిక రోగులకు వైద్యతనిఖీలు చేసి నెల రోజులకు సరిపడే మందులను ఉచితంగా అందజేశారు. సర్పంచ్ నిరుజోగి వెంకటరావు శిబిరాన్ని పర్యవేక్షించారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



మాట్లాడుతున్న ఏపీఎం ఉమామహేశ్వరరావు

మెరకముడిదాం: స్త్రీనిధి రుణాలను డ్వాక్రా సంఘాల సభ్యులు సకాలంలో చెల్లించేలా చూడాలని, మొండిబకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని మండల వీఓఏలకు వైఎస్సార్ క్రాంతిపదం ఏపీఎం ఉమామహేశ్వరరావు సూచించారు. స్థానిక వైఎస్సార్‌క్రాంతిపదం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్త్రీనిధి రుణాలతో పాటు బ్యాంకు రుణాలు, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన రుణాలను శతశాతం వసూలు చేయాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించారని చెప్పారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి స్త్రీనిధి రుణాల లక్ష్యంగా రూ.5 కోట్లు కాగా 257 డ్వాక్రా సంఘాల్లోని 500 మంది సభ్యులకు ఇప్పటివరకు రూ. 4.14 కోట్లు అందజేశామని తెలిపారు. సీసీలు ఆదినారాయణ, శాంతారావు, ఎల్‌సీ దుర్గారావు పాల్గొన్నారు.

విద్యార్థినుల విజ్ఞాన యాత్ర



ఇండస్ట్రియల్ విజిట్‌కు వెళుతున్న విద్యార్థినులు

కొత్తవలస: వియ్యంపేట బాలికల గురుకుల పాఠశాలలో వృత్తి విద్య కోర్సును అభ్యసిస్తున్న 144 మంది విద్యార్థినులు విజ్ఞానయాత్రలో భాగంగా ప్రిన్సిపాల్ టి.జయశ్రీ ఆధ్వర్యంలో బుధవారం ఇండస్ట్రియల్ విజిట్ చేశారు. మండల కేంద్రంలోని గ్లోరి స్టిచ్చింగ్ సెంటర్‌ను సందర్శించారు. మగ్గం వర్క్ ,కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వర్క్ మెషినరీలపై వస్త్రాల తయారీపై సెంటర్ నిర్వాహకులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సుల అభ్యసనతో తొందరగా ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశం ఉందన్నారు. వృత్తివిద్య ట్రైనీ డి.హుస్సేనమ్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

శృంగవరపుకోట: జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని వెంకటరమణపేట గ్రామంలో సమగ్ర మహిళా శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలో బాలికల హక్కులపై బుధవారం కళాజాత నిర్వహించారు. వేపాడ మండలం ఆతవ గ్రామానికి చెందిన అంబేడ్కర్ కళాజాత బృందం సభ్యులు బాలికల హక్కులు, బాలికల చదువు, బాలికల రక్షణ తదితర అంశాలపై పాటల రూపంలో అవగాహనకల్పించారు.బాలికలు మన భవితకు దీపికలు, ఆడపిల్ల చదువు అందరి జీవితాలకు వెలుగు అంటూ కళాజాత సభ్యులు ప్రచారం చేశారు. గ్రామసర్పంచ్ మంచిన రామకోటి, ఎంపీటీసీ రాపర్తి రామచంద్రరావు, ఐసీడీఎస్ పీఓ ఉమ, సూపర్వైజర్ సుశీల, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

- సీఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి
- ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాం
- చంద్రబాబునాయుడు అంటేనే మోసం, దగా
- ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



డ్వాక్రా సంఘాల సభ్యులకు ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు



సంబరాలకు హాజరైన మహిళలు

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాయని, మహిళలు, పేదలు, అన్నివర్గాల ప్రజలు మరిం త ఎదగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆకులడిపో వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వెలుగు ఏపీఎం సురేష్ కుమార్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్.కోట నియోజకవర్గంలోని 5,389 డ్వాక్రా సంఘాలకు చెందిన 61,966 మంది మహిళల ఖాతాల్లో ఆసరా పథకంలో భాగంగా నాలుగు విడతల్లో రూ.142.80 కోట్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జమ చేసిందని చెప్పారు. 2019 ఏప్రిల్ 11 నాటికి డ్వాక్రా సంఘాలకు బ్యాంకుల్లో ఉన్న అప్పును నాలుగు విడతల్లో చెల్లిస్తామని 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, మాట ప్రకారం ఇప్పటికే మూడు విడతల్లో మహిళల ఖాతాల్లో డబ్బులు జమచేశారని, ప్రస్తుతం నాలుగో విడత జమచేశారని చెప్పారు. 2014 ఎన్నికల సమయంలో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ చేయకుండా మోసం చేశారని గుర్తు చేశారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేస్తామని చెప్పడంతో పాటు మేనిఫెస్టోలో పేర్కొన్న 600 హామీల్లో ఏఒక్కటి కూడా అమలు చేయకుండా చంద్రబాబునాయుడు మాటతప్పారని ఆరోపించారు. చంద్రబాబు అంటేనే మోసం, దగా అని మండిపడ్డారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం

అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్ సమప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి అన్నారు. వైఎస్సార్ ఆసరా, చేయూత, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, తదితర పథకాలకు సంబంధించిన డబ్బుల ను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలనే ఉద్దేశంతో వారి చదువుల కోసం మదుపులు పెడుతున్నది, సామాజిక పింఛన్ రూ.3,000 ఇస్తున్నది దేశంలో మన రాష్ట్రంలో మాత్రమేనని అన్నారు. ప్రతీ నెల ఒకటో తేదీ ఉదయాన్నే వృద్ధులు, దివ్యాంగు లు, వితంతువులకు తలుపుతట్టి వలంటీర్లు పింఛన్ ఇస్తున్నారని చెప్పారు. పథకాల కోసం మీలో ఎవరైనా ఎమ్మెల్యే, సర్పంచ్, ఎంపీటీసీ లేదా నాయకుల దగ్గరికి తిరిగారా, ఎవ్వరికైనా లంచాలు ఇచ్చారా అని అడగ్గా మహిళలు లేదంటూ బదులిచ్చారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలు వైద్యం చేయించుకునేందుకు గతంలో ఉన్న రూ.5 లక్షల వ్యయపరిమితిని రూ.25 లక్షలకు పెంచామని తెలిపారు. జగనన్న పాలనలో ప్రతీ గ్రామానికి మేలు జరిగిందని, సచివాలయవ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయని వివరించారు. వలంటీర్ల ద్వారా పార్టీలకతీతంగా అర్హులకు పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఎస్.కోటలోని 30 పడకల ప్రభుత్వాస్ప త్రిని 100 పడక ల ఆస్పత్రిగా మార్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. జలజీవన్ మిష న్ పథకంలో భాగంగా నియోజకవర్గంలో రూ.216 కోట్లతో ఇంటింటి కీ తాగునీటి కుళాయిల ఏర్పాటు పనులు చేపడుతున్నామని వివరించారు. నాడు–నేడులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ను ఆధునీకరించామని, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, హెల్త్ హెల్‌నెస్ సెంటర్లకు భవనాలు నిర్మించామని చెప్పారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, కొత్త బీటీ రోడ్లతో పాటు పాతవాటిని పునరుద్ధరిం చా మని, గిరిజన గ్రామాలకు రహదారి, తాగునీటి సదుపాయం కల్పిం చామన్నారు. జగనన్న లేఅవుట్లు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇళ్ల పట్టాలు, ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఎల్లోమీడియా, టీడీపీ చేసే దుష్ప్ర చారాన్ని నమ్మవద్దని సూచించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, డీసీసీబీ చైర్మన్ చినరామునాయయుడు, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రహ్మాన్, మండల యూత్ అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను, జేసీఎస్ కన్వీనర్ బి.శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు రామ్మూర్తినాయుడు, ఎంపీడీఓ సాంబశివరావు, తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ లక్ష్మి, వెలుగు ఏసీ అదియ్య తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

రూ.7.70 లక్షలు అందాయి..



వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా నాలుగు విడతల్లో మా సంఘానికి రూ.7.70 లక్షలు రుణమాఫీ కింద అందాయి. మహిళలకు ఈపథకం ఆర్థికంగా ఎంతో ఆదుకుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అర్హులకు పారదర్శకంగా అందుతున్నాయి. నాకు వచ్చిన ఆసరా డబ్బులతో పాటు రైతు భరోసా సహాయం, మరికొంత మొత్తం కలిపి మా అబ్బాయితో స్టడీరూమ్ ఏర్పాటు చేయించాం. పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహంతో మహిళలు జీవనోపాధులు ఏర్పాటు చేసుకుంటున్నారు.

– సీహెచ్.భవాని, ఎస్.కోట.

ఆసరాతో పాటు సున్నావడ్డీ అందించారు



జగనన్న ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు ఆసరా పథకంలో భాగంగా నాలుగు విడతల్లో రుణమాఫీ డబ్బులు అందించడంతో పాటు సున్నా వడ్డీ పథకం అమలు చేయడం వల్ల మా పై భారం పడలేదు. . ఆసరా ఒక్కటే కాకుండా పిల్లలకు అమ్మవడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతుభరోసా, చేయూత ఇలా ఎన్నో పథకాలతో పేదకుటుంబాలను ఆదుకుంటున్నారు.

– కె.సత్యవతి, ఎస్.కోట

పాఠశాలల సందర్శన

వేపాడ: మండలంలోని బానాది ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ–2 బాలభాస్కరరావు బుధవారం సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలు, తరగతిగదులు, విద్యార్థుల వర్క్ బుక్స్, టీచర్ల లెసన్ ప్లాన్‌ను పరిశీలించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంటకాలను రుచి చూశారు.

మధ్యాహ్న భోజనాల పరిశీలన

గజపతినగరం: స్థానిక ఏఎస్ఎన్ఎం పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను సీఆర్పీ రామసూరిరెడ్డి బుధవారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నిర్వాహ కులు మెనూ ప్రకారం వంటలు రుచికరంగా చేయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు విద్యార్థుల అభ్యసన స్థాయిని పరీక్షించారు.



వేపాడ: బానాదిలో మధ్యాహ్న భోజన వంటకాలను రుచి చూస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

17,18న జిల్లాస్థాయి పోటీలు

వేపాడ: మండలంలోని జాకేరులో వీరాంజనేయస్వామి, పైడమ్మ, చిన్నమ్మతల్లి పేరంటాల తీర్థం సందర్భంగా ఈనెల 17న జిల్లా స్థాయి గుర్రాల పరుగు ప్రదర్శన, 18న జిల్లాస్థాయి ఎడ్లపరుగు, సంగిడీ రాళ్ల పోటీలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ బుద్దా చిన్నమ్ములు, అప్పలనాయుడు, గ్రామపెద్దలు బుధవారం తెలిపారు. 16వ తేదీ నుంచి మూడు రోజుల పాటు తీర్థం నిర్వహించనున్నట్లు చెప్పారు. గుర్రాలు, ఎడ్ల పరుగు ప్రదర్శన, సంగిడీ రాళ్ల పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే మూడు రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

రైతు సంక్షేమానికి కృషి



రైతు భరోసా కేంద్రం భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గంట్యాడ: రైతు సంక్షేమం, వారి అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని వసం త గ్రామంలో రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే) నూతన భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో ఆర్బీకే లు ఏర్పాటు చేసి రైతుల చెంతకే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందిస్తున్నారని చెప్పారు. రైతుల నుంచి ధాన్యాన్ని కూడా ఆర్బీకేల ద్వారా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందన్నారు. ఏటా రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా పేరిట రూ.13,500 ప్రభుత్వం అందజేస్తోందని చెప్పారు. ప్రకృతి విపత్తుల వల్ల పంటలకు నష్టం జరిగితే వెనువెంటనే పరిహారం అందిస్తూ సీఎం జగన్ రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. రైతులకు అన్ని విధలా వెన్నుదన్నుగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా 550కు పైగా రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నామని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటు పడుతున్న సీఎం జగన్‌ని మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, సర్పంచ్ శిరికి అచ్చియ్యమ్మ, ఎంపీటీసీ చొక్కాకుల చంద్రకళ, వైఎస్సార్‌సీపీ నాయకులు లచ్చిరెడ్డి కృష్ణ, కిలపర్తి అప్పలనాయుడు, పి.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ పావని

మెరకముడిదాం: మండలంలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ అధికారులకు ఎంపీడీఓ ఎం.పా వని సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ ఏఈ ఎం.వి.రమణ, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇంకా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను వెంటనే లబ్ధిదారులు పూర్తిచేసేలా అవగాహన కల్పించాలని కోరారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండలంలో 247 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో నిలిచి పోయాయని, ఈ నిర్మాణాలను పూర్తి చేయించి, బిల్లుల చెల్లింపులకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాలని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు.

సామూహిక అక్షరభ్యాసాలు



కొత్తవలస: భారతీయ విద్యాకేంద్రం పాఠశాలలో చిన్నారులతో అక్షరభ్యాసాలు చేయిస్తున్న తల్లిదండ్రులు



కొత్తవలస: గాయత్రీ విద్యామందిర్‌లో చిన్నారులతో అక్షరాభ్యాసాలు చేయిస్తున్న తల్లిదండ్రులు



లక్కవరపుకోట: శ్రీచైతన్య పాఠశాలలో సామూహిక అక్షరభ్యాసాలు



బొండపల్లి: దేవుపల్లి రాజరాజేశ్వరీ ఆలయంలో అక్షరాభాస్యాలు చేయిస్తున్న అర్చకులు శ్రీదర్



చీపురుపల్లి: వంగపల్లిపేట పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న విద్యార్థుల



శృంగవరపుకోట: వెంకటరమణపేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో అక్షరభ్యాసం చేయిస్తున్న కార్యకర్త క్రాంతి

కొత్తవలస/లక్కవరపుకోట: వసంత పంచమి సందర్భంగా కొత్తవలస మండల కేంద్రంలోని భారతీయ విద్యాకేంద్రం, గాయత్రి విద్యామందిర్ పాఠశాలల్లో ప్రిన్సిపాల్లు కె.సత్య నారాయణ, కె.పూర్ణ ఆధ్వర్యంలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ముందుగా సరస్వతీదేవికి పూజలు చేశారు. ఎల్.కోటలోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ సంగం వెంకటర మణ ఆధ్వర్యంలో 42 మంది చిన్నారులతో అక్షరభ్యాసం చేయించారు.

దేవుపల్లిలో..

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో అర్చకులు దూసి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం సామూహిక అక్షరభ్యాసాలు చేయించారు. అలాగే రాచ కిండాం హైస్కూల్‌లో హెచ్‌ఎం టి. సన్యాసిరాజు ఆధ్వర్యంలో సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో..

శృంగవరపుకోట: వసంత పంచమి సందర్భంగా వెంకటరమణపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో అంగన్‌వాడీ కార్యకర్త క్రాంతి సరస్వతీ పూజ చేయించి, అక్షరాభ్యాసం చేయించారు. మండలం పరిధిలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో సరస్వతీదేవి పూజలు చేశారు.

సరస్వతీదేవికి పూజలు

చీపురుపల్లి: వసంత పంచమి సందర్భంగా పట్టణంలోని వంగపల్లిపేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం సరస్వతీదేవికి పూజలు చేశారు. విద్యార్థులు సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.

డీటీ రమేష్‌కు బదిలీ

దత్తిరాజేరు: మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా(డీటీ) పని చేస్తున్న రమేష్‌కు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజాం మండలానికి బుధవారం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇక్కడికి బొబ్బిలి డీటీగా పని చేసిన గౌరీశంకర్ రానున్నారని కార్యాలయ అధికారులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

చీపురుపల్లి: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతూ తాలూకా జేఏసీ ప్రతినిధులు స్థానిక తహసీల్దార్ ఎన్.ప్రసాద్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీ సుకెళ్లాలని తహశీల్దార్‌ను వారు కోరారు. జేఏసీ ప్రతినిధులు ఎల్.అప్పలనాయుడు, ఎం. అప్పలనాయుడు, పాల్గొన్నారు.

గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ

- ఆలయాల నిర్మాణాలకు శంకుస్థాపన
- పూర్తయిన దేవాలయాల ప్రారంభోత్సవం



కొత్తవలస: సుందరయ్యపేటలో బంగారమ్మ తల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు




కొత్తవలస: గొల్లపేటలో రాధాకృష్ణ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు



గుర్ల: గోవుపేట షిర్డీసాయి ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు



దత్తిరాజేరు: దత్తిలో ఆదివరాహస్వామి ఆలయ నిర్మాణానికి పూజలు చేస్తున్న తిరుపతినాయుడు దంపతులు



దత్తిరాజేరు: విజయరాంపురంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవంలో భక్తులు

కొత్తవలస: మండలంలోని సుందరయ్యపేటలో ఎంపీటీసీ లెంక వరహాలు ఆధ్వర్యంలో గ్రామదేవత బంగారమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేశారు. అమ్మవారిని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయ ప్రతిష్ఠ

గుర్ల: మండలంలోని గోవుపేటలో షిర్డీ సాయిబాబా ఆలయ ప్రతిష్ఠోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వరుడు, అంభయాంజనేయస్వామి, సాయిబాబా విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈసందర్భంగా హోమాలు,ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు పూజల్లో పాల్గొన్నారు.

విజయరాంపురంలో..

దత్తిరాజేరు: మండలంలోని విజయరాంపురంలో అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠాపన బుధవారం నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేకపూజలు చేసి ఆలయంలో స్వామి వారి విగ్రహాన్ని, గోపురంపై పూర్ణకలశాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు.

రాధాకృష్ణ దేవాలయానికి శంకుస్థాపన

కొత్తవలస: మండల కేంద్రంలోని గొల్లపేటలో రాధాకృష్ణ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వరాహస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

దత్తిరాజేరు: మండలంలోని దత్తి వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆది వరాహస్వామి ఆలయ నిర్మాణానికి ఆలయ ధర్మకర్త పెంకి తిరుపతినాయుడు దంపతులు బుధవారం శంకుస్థా పన చేశారు. అర్చకులు మందాడి హరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.